# హామీల పేరుతో కాంగ్రెస్ మోసం

- మరో మూడేళ్లు అయితే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడుతారు
- వచ్చేది టీఆర్ఎస్ ప్రభుత్వమే.. కాబోయే సీఎం కేసీఆర్
- హస్తం పార్టీకి గుణపాఠం చెప్పాలి
- రాష్ట్ర మాజీ ఎఫ్డిసి చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

5




తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

సోమవారం, డిసెంబర్ 08, 2025 | సంపుటి-1 సంచిక-355 పేజీలు-9

The Largest Readers Local Digital Daily








# పరిహారం పరిహాసం!

సిగాచి పరిశ్రమలో పేలుడు జరిగి 42 మంది మరణించారు. వీరికి ప్రభుత్వం కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశాలు ఇచ్చింది. అప్పట్లో ఏఐసీసీ పరిశీలకులు మీనాక్షి నటరాజన్, పీసీపీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రమాదం జరిగిన ఫ్యాక్టరీ ని దర్శించారు. మృతి చెందిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 10 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దేనికి తోడు కేంద్ర ప్రభుత్వం కూడా తన పరిధిలోని పరిహారం చెల్లించాలని ఆదేశాలు ఇచ్చింది. అన్నీ బాగానే ఉన్నాయి కానీ ఇంత వరకు మృతుల కుటుంబాలకు రూపాయలు అందలేదు. అప్పట్లో వేడి మీద మృతుల కుటుంబాల తరలించే సమయంలో ఖర్చుల కోసం కొంత మొత్తం పంపిణీ చేశారు. ఇంకా మిగిలిన డబ్బులు ఎవ్వరికి ఇవ్వలేదు. దీంతో పలువురు మృతుల కుటుంబాల వారు సంగారెడ్డిలో కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉన్నారు. వీరికి సామాజిక కార్యకర్త అశోక్ కుమార్ లాంటి వారు తమ వంతు సహకారం అందిస్తున్నారు. గత నెల 20 తేదీన మాజీ మంత్రి హరీష్ రావు సి ఎం కు ఇదే విషయం లో బహిరంగ లేఖ కూడా రాశారు. మృతుల కుటుంబాలకు డెత్ సర్టిఫికెట్ లు కూడా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సిగాచి పరిశ్రమ పేలుడు విచారణ కోసం కమిటీ సంగారెడ్డి జిల్లా పాశ మైలారం పారిశ్రామిక ప్రాంతంలోని సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన భారీ పేలుడు పై తెలంగాణ ప్రభుత్వం నలుగురు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ జులై 2025లో ఏర్పడి, ఒక నెలలో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రమాదానికి కారణాలు, భద్రతా ఉల్లంఘ నలు, రక్షణ చర్యలు పాటించక పోవడం వంటి అంశాలను పరిశీలించి, భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు రాకుండా సిఫార్సులు చేయాలి. కమిటి ఏర్పడి మూడు నెలల అవుతున్న నివేదిక విషయం ఇంకా బహిర్గతం కాలేదు.

కేవీ రవీందర్
(పటాన్ చెరు, సిరి న్యూస్)



- సిగాచి మృతుల కుటుంబాలకు అందని ఆర్థిక సాయం
- హరీష్ రావు లేఖ రాసినా స్పందన కరువు
- తప్పని ఎదురుచూపులు

3

# ఐక్యతతోనే అభివృద్ధి



- కలిసికట్టుగా ముందడుగు వేయండి
- గ్రామ అభివృద్ధి ఎల్లవేళలా తొడ్పాటునందిస్తా
- ఏకగ్రీవం అయిన బొగ్గులోని బండ గ్రామం
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును కలిసి గ్రామ సర్పంచ్, గ్రామస్తులు
- అభినందనలు తెలిపి సన్మాంచిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

2

# సీటు మీది.. ఫీజు నాది

- ఎంబీబీఎస్ సీటు సాధించిన పేద దళిత విద్యార్థి
- చేయూత అందించిన మాజీ మంత్రి హరీష్ రావు
- బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన గురుకుల పాఠశాలలో చదివిన పెర్క శ్రీజ
- రూ. 60 వేల ఆర్థిక సాయం అందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

2




## కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న

# మోడీ సర్కార్

## కార్మికుల జీతాలు పెరగడం లేదు

- ఆదాని, అంబానీ ఆస్తులు పెరుగుతున్నాయి
- కేటీఆర్ నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా కలిసివస్తే స్వాగతిస్తాం
- సీఎంకు లేబర్ కోడ్స్ పై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ లో బిల్లు పెట్టి కేంద్రానికి పంపాలి
- సీఐటీయూ ఉమ్మడి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి బీవీ రాఘవులు
- మెదక్ లో అట్టహాసంగా ప్రారంభమైన సీఐటీయూ రాష్ట్ర మహాసభలు

4



- కలిసికట్టుగా ముందడుగు వేయండి
- గ్రామ అభివృద్ధి ఎల్లవేళలా తొడ్పాటునందిస్తా
- ఏకగ్రీవం అయిన బొగ్గులోని బంద గ్రామం
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును కలిసి గ్రామ సర్పంచ్, గ్రామస్తులు
- అభినందనలు తెలిపి సన్మాంచిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

# ఐక్యతతోనే అభివృద్ధి



**సిద్దిపేట, సిరి న్యూస్:** గ్రామ ప్రజలు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించ వచ్చు అని అందుకు నిదర్శనం బొగ్గులోని బండ (పాండవ పురం ) అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట అర్బన్ మండలం బొగ్గు లోని బండ గ్రామం సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అందె శంకర్, గ్రామస్తులు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుని కలిశారు.

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఐక్యతను బొగ్గులోని బండ మరో సారి నిదర్శనంగా చూపిందన్నారు.. అందరి ఐక్యతతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని, అందరు కలసి కట్టుగా ఉండాలని సూచించారు.. గ్రామ అభివృద్ధి ఏళ్లవేళల నా తొడ్పాటు ఉంటుందన్నారు.

గ్రామాన్ని ఆదర్శం గా నిలిచేల కొత్త పాలక వర్గం కృషి చేయాలని చెప్పారు.. ఈ సందర్భంగా గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపి ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన సర్పంచ్ ను సన్మానించారు..

---

- ఎంబీబీఎస్ సీటు సాధించిన పేద దళిత విద్యార్థి
- చేయూత అందించిన మాజీ మంత్రి హరీష్ రావు
- బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన గురుకుల పాఠశాలలో చదివిన పెర్క శ్రీజ
- కూతురు చదువుకోసం హరీశ్ రావుకు అర్జీ పెట్టుకున్న విద్యార్థిని తండ్రి
- రూ.60 వేల ఆర్థిక సాయం అందించిన మాజీ మంత్రి
- చదువు పూర్తయ్యే వరకు కళాశాల ఫీజు చెల్లిస్తా
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో మెడికల్ కళాశాలల ఏర్పాటు చేశాం
- వైద్య విద్య సీట్లు పెంచిన ఫలితమే ఇది
- వైట్ కోట్ విప్లవం సృష్టించి బడుగు, బలహీన వర్గాలను వైద్య విద్య దిశగా బాటలు వేసిన కేసీఆర్
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

# సీటు మీది.. ఫీజు నాది..

**సిద్దిపేట, సిరి న్యూస్:** ధనిక కుటుంబాలకే ఎంబీబీఎస్ చదువు.. ఆర్థిక స్తోమత ఉన్నవారికే వైద్య విద్య.. డబ్బుంటేనే ఒంటిపై వైట్ కోట్.. తెలంగాణ స్వరాష్ట్రం సాకారం కాక ముందు ఈ పరిస్థితి ఉండేది. కానీ నేడు సీన్ రివర్స్ అయ్యిందని, ధనికుల కంటే ఎక్కువగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులే ఎంబీబీఎస్ సీట్లు సాధిస్తున్నారని, ఇదంతా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన ఫలితమేనని అర్థమవుతున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనతో పాటు వైద్య విద్య సంస్కరణలలో భాగంగా కేసీఆర్ సృష్టించిన వైట్ కోట్ విప్లవం పేద విద్యార్థుల ముఖాల్లో వెలుగులు నింపుతున్నదన్నారు. ఒకప్పుడు అందని ద్రాక్ష గా మెడికల్ విద్య ఉండే నేడు అందుబాటులో వైద్య విద్యా అనే విధంగా కేసీఆర్ ఏర్పాటు చేసిన జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కళాశాల, స్థానిక విద్యార్థులకు స్థానికంగా అవకాశం రావడామే అన్నారు..

## పేద కుటుంబానికి చెందిన శ్రీజ వైద్య విద్యకు హరీశ్ రావు ఆర్థిక భరోసా..

సిద్దిపేట పట్టణంలోని పేద దళిత కుటుంబానికి చెందిన పెర్క శ్రీజ కరీంనగర్ చెల్మెడ ఆనంద్ రావు వైద్య కళాశాల లో ఎం బీబీ ఎస్ సీటు సాధించింది.. తండ్రి శ్రీనివాస్ ఎదో చిన్న చిన్న పనులు చేస్తూ సంపాదిస్తూ ఉంటాడు.. ఆయన సంపాదన కుటుంబ పోషణకు చాలదు.. కూతురు శ్రీజ చిన్నప్పటి నుండి చదువు లో ముందంజ లో ఉంటుంది.. 5వ తరగతి నుండి ఇంటర్మిడియట్ వరకు మిట్టపల్లి రెసిడెన్షియల్ లో చదువు కొని, నీట్ ర్యాంక్ సాధించింది..ఎంబీబీస్ చేయాలి డాక్టర్ కావాలి అనే ఆమె ఆశయం కు ఆర్థిక స్తోమత అడ్డు వస్తుంది..ఇటీవల తండ్రి శ్రీనివాస్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారిని కలసి నా బిడ్డ వైద్య విద్య కు మీరు సహాయం చేయాలి.. నాకు చదివించే స్తోమత లేదు అని హరీష్ రావు ను వేడుకున్నారు.. ఈ సందర్భంగా హరీష్ రావు గారు ఆమె కు ఈ సంవత్సరం అయ్యే కళాశాల ఫీజు 60వేలు రూపాయలు వారికీ అందించారు.. శ్రీజ వైద్య విద్య పూర్తి అయ్యే వరకు తాను ఫీజు చెల్లిస్తా అని హామి ఇచ్చారు.. సిద్దిపేట నియోజకవర్గంలో పేద విద్యార్థుల చదువు కు తాను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు..

## మానవత్వం చాటుకున్న హరీష్ రావు

హరీష్ రావు అంటే పేదల పెన్నిధి.. ఆయన ఒక మానవత్వ శిఖరం.. ఆపద ఉంది అంటే నేను ఉన్న అంటూ వచ్చే మహా నేత హరీష్ రావు అని తెలియని వారు ఉండరు అలాంటి నాయకుడు అని మరో సారి హరీష్ రావు గారు తనకు తానే మానవత్వానికి సాటి అని నిదర్శనం గా చూపారు.. గతం లోనే సిద్దిపేట పట్టణం కు చెందిన గుమస్తా కు చెందిన ఇద్దరి బిడ్డల వైద్య విద్య పూర్తి చేసే వరకు సహాయం అందించి చదివించారు.. అదేవిదంగా సిద్దిపేట కు చెందిన ముగ్గురు పేద విద్యార్థుల కు నర్సింగ్ విద్య సహాయం అందించి సదివిస్తున్నారు.. ఇటీవల ఓకే కుటుంబం లో నలుగురు అమ్మాయి లు ఎంబీబీస్ చదువుతున్నారు.. గతం లోనే ఇద్దరు అమ్మాయిలకు సిటు వచ్చింది.. ఇద్దరు అమ్మాయి లకు ఇటీవల ఎంబీబీస్ లో సిటు సాధిస్తే వారికి సహాయం అందించారు.. ఇలా ఎంతో మంది పేద విద్యార్థుల చదువు లకు సహాయం చేస్తు మానవత్వం చాటుకుంటున్నారు.. నేడు దళిత కుటుంబానికి చెందిన శ్రీజ కు వైద్య విద్య కు సహాయం చేసి మరో సారి గొప్ప మనసును.. మానవత్వాన్ని చాటుకున్నారు..



## హరీష్ రావుకి రుణపడి ఉంటాం..

నా బిడ్డ కు డాక్టర్ కావాలి అనే ఆశయం.. అ ఆశయానికి ఆర్థిక స్థోమత అడ్డు.. అలాంటి పరిసితి లో మీ సహాయం కావాలి హరీష్ అన్న అని హరీష్ అన్న దగ్గరికి వెళితే నేను ఉన్న నీ బిడ్డను చదివిస్తా డాక్టర్ కల నెరవేరుస్తా అని ఆర్థిక సహాయం ఇచ్చి.. వచ్చే నాలుగేళ్ళ వైద్య విద్య నేనే చదివిస్తా అని హరీష్ రావు భరోసానివ్వడం ఎంతో సంతోషం గా ఉందని పెర్క శ్రీనివాస్.. బిడ్డ శ్రీజ లు సంతోషం వ్యక్తం చేసారు.. హరీష్ రావు సార్ కి ఎల్లప్పుడూ ఋణపడి ఉంటామన్నారు.

# పరిహారం.. పరిహాసం..

- సిగాచి మృతుల కుటుంబాలకు అందని ఆర్థిక సాయం
- హరీష్ రావు లేఖ రాసినా స్పందన కరవు
- తప్పని ఎదురుచూపులు



**కేవీ రవీందర్**
**(పటాన్ చెరు, సిరి న్యూస్)**

సిగాచి పరిశ్రమ లో పేలుడు జరిగి 42 మంది మరణించారు. వీరికి ప్రభుత్వం కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశాలు ఇచ్చింది. అప్పట్లో ఏ ఐ సి సీ పరిశీలకులు మీనాక్షి నటరాజన్, పీ సీ పీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తో పాటు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రమాదం జరిగిన ఫ్యాక్టరీ నీ దర్శించారు. మృతి చెందిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 10 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దేనికి తోడు కేంద్ర ప్రభుత్వం కూడా తన పరిధిలోని పరిహారం చెల్లించాలని ఆదేశాలు ఇచ్చింది. అన్నీ బాగానే ఉన్నాయి కానీ ఇంత వరకు మృతుల కుటుంబాలకు రూపాయలు అందలేదు. అప్పట్లో వేడి మీద మృతుల కుటుంబాల తరలించే సమయంలో ఖర్చుల కోసం కొంత మొత్తం పంపిణీ చేశారు. ఇంకా మిగిలిన డబ్బులు ఎవ్వరికి ఇవ్వలేదు. దీంతో పలువురు మృతుల కుటుంబాల వారు సంగారెడ్డి లో కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉన్నారు. వీరికి సామాజిక కార్యకర్త అశోక్ కుమార్ లాంటి వారు తమ వంతు సహకారం అందిస్తున్నారు. గత నెల 20 తేదీన మాజీ మంత్రి హరీష్ రావు సి ఎం కు ఇదే విషయం లో బహిరంగ లేఖ కూడా రాశారు. మృతుల కుటుంబాలకు డెత్ సర్టిఫికెట్ లు కూడా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సిగాచి పరిశ్రమ పేలుడు విచారణ కోసం కమిటీ సంగారెడ్డి జిల్లా పాశ మైలారం పారిశ్రామిక ప్రాంతంలోని సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన భారీ పేలుడు పై తెలంగాణ ప్రభుత్వం నలుగురు నిపుణుల తో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ జులై 2025 లో ఏర్పడి, ఒక నెలలో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రమాదానికి కారణాలు, భద్రతా ఉల్లంఘనలు, రక్షణ చర్యలు పాటించక పోవడం వంటి అంశాలను పరిశీలించి, భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు రాకుండా సిఫార్సులు చేయాలి. కమిటి ఏర్పడి మూడు నెలల అవుతున్న నివేదిక విషయం ఇంకా బహిర్గతం కాలేదు.

## కమిటీ వివరాలు

కమిటీ చైర్మన్‌గా డాక్టర్ బి. వెంకటేశ్వరరావు (సీఎస్ఐఆర్‌ఐఐసీటీ సైంటిస్ట్) నియమితులయ్యారు. సభ్యులుగా డాక్టర్ టి. ప్రతాప్ కుమార్, డాక్టర్ సూర్య నారాయణ, డాక్టర్ సంతోష్ ఘుగే ఉన్నారు. ఈ కమిటీ పరిశ్రమను సందర్శించి, డస్ట్, భద్రతా లోపాలు ప్రధాన కారణాలని గుర్తించిందని తెలుస్తోంది. ప్రమాద వివరాలు పరిశ్రమలో 143 మంది కార్మికులు ఉండగా, 42 మంది మరణించారు, 35 మంది గాయపడ్డారు, 10 మంది ఆచూకోలేదు. పాత డ్రయర్‌ను తొలగించకపోవడం, నిర్లక్ష్యం కారణాలుగా నివేదిక లో తేలింది. మృతుల కుటుంబాలకు రూపాయలు 1 లక్ష, గాయపడిన వారికి రూపాయలు 50,000 నష్టపరిహారం, ఆచూకీ లేని కుటుంబాలకు రూపాయలు 10,000



తాత్కాలిక సహాయం అందించారు.సిగాచి పరిశ్రమ పాశ మైలారం పేలుడులో (2025 జూన్ 29 నాడు) పేలుడు పదార్థాలు లేవని అధికారికంగా నిర్ధారణ కాలేదు.

## ప్రాథమిక నివేదికలో వెల్లడైన అంశాలు

ఇది మైక్రోక్రిస్టలైన్ సెల్యూలోజ్ (ఎం సి సీ) ఉత్పత్తి యూనిట్‌లో స్ప్రే డ్రయ్యర్ లోపం వల్ల ఒత్తిడి పేలుడు మాత్రమే ప్రాథమిక దర్యాప్తు ల్లో రియాక్టర్ లేదా బాయిలర్ లో పేలుడు పదార్థాలు లేవని కంపెనీ, అధికారులు స్పష్టం చేశాయి. ఎన్ డీ ఎం ఏ అధ్యయనంలో శిథిలాల్లో డ్రమ్ లలో ఉన్న రసాయనాలు సాధారణ మేనని, పేలుడు రసాయనాలు కనుగొనబడ లేదని సమాచారం. అయితే కొన్ని వర్గాల వారు మాత్రం ఎం సి సి ఉత్పత్తికి ఇంత తీవ్ర పేలుడు సాధ్యం కాదని అనుమానించి, అనధికార పేలుడు పదార్థాలు (ఎక్స్‌ప్లోసివ్స్) తయారు చేస్తున్నారా అని ప్రశ్నించారు. అయితే దర్యాప్తు ఇంకా పూర్తి కాకపోవడంతో ఇది అనుమానాలు మాత్రమే అని బావిస్తున్నారు. ఇంకా ఎటువంటి ధృవీకరణ ఇవ్వలేరు.

## ప్రస్తుత స్థితి

డిసెంబర్ 2025 నాటికి పూర్తి ల్యాబ్ నివేదికలు రాలేదు, కానీ పేలుడు యాంత్రిక లోపమే కారణమని ప్రాథమిక ముగింపు ఇచ్చినట్లు తెలుస్తోంది. పేలుడు పదార్థాలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని అధికారులు పేర్కొన్నారు. పేలుడు పదార్థాలు ప్రధానంగా మైనింగ్, నిర్మాణం, క్వారీ ల్లో రాళ్లు పిండి చేయడానికి వాడతారు. ఎరువు ల్లో (అమ్మోనియం నైట్రేట్ వంటివి) వ్యవసాయ పంటల పెరుగుదలకు, పారిశ్రామిక పేలుడు సమ్మేళనాలు ఏ ఎన్ ఎఫ్ ఓ తయారీకి ఉపయోగిస్తారు. బాణ సంచా, కలుపు మందులు, పురుగు మందుల్లో కూడా ఉంటాయి. పారిశ్రామిక వాడుకలు మైనింగ్, గ్రానైట్ క్వారీల్లో జెల్లటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, గన్‌పౌడర్ ఉపయోగం నిర్మాణం, తవ్వకాల్లో వాణిజ్య పేలుడు పదార్థాలు, ఎల్ ఓ ఎక్స్ (ద్రవ ఆక్సిజన్) రకాలు ప్రపంచ యుద్ధాల్లో నైట్రేట్ల కొరత సమయంలో వాడారు. భారత దేశంలో పీ ఈ ఎస్ ఓ లైసెన్స్ తప్పనిసరి, పేలుడు పదార్థాల చట్టం 1884 ప్రకారం ఉల్లంఘనకు జైలు, జరిమానా విధించబడతాయి. ఉగ్రవాద కార్యకలాపాల్లో ఐ ఈ డీ ల తయారీకి కూడా వాడుతారు కానీ కఠినంగా నియంత్రణలో ఉంటాయి.

## అసలు సిగాచి అంటే ఏమిటి

సిగాచి పరిశ్రమ అనేది భారతదేశంలో మైక్రోక్రిస్టలైన్ సెల్యులోజ్ (ఎం సి సీ) పౌడర్ ను ప్రధానంగా ఉత్పత్తి చేసే అగ్రగామి రసాయన కంపెనీ. ఇది ఫార్మాస్యూటికల్, ఆహార, న్యూట్రాస్యూటికల్స్ పరిశ్రమలకు ఎక్సిపియెంట్స్ సరఫరా చేస్తుంది. 1989లో స్థాపించబడిన ఈ కంపెనీ 65 దేశాలకు ఎగుమతులు చేస్తూ అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు ( సి జి ఎం పి ఇ ఎస్ ఓ 9001:2015) పాటిస్తోంది.

## చరిత్ర

సిగాచి క్లోరో కెమికల్స్ ప్రయివేట్ లిమిటెడ్ గా 1989 జనవరి 11 న ప్రారంభమై, 1990లో పటాన్ చెరు మండలం పాశ మైలారం లో తొలి యూనిట్ ను ఏర్పాటు చేసింది. 1995 నుంచి ఎం సి సీ ఉత్పత్తి ప్రారంభించి, 2012లో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారి స్టాక్ మార్కెట్ లో లిస్ట్ అయింది.

## ఉత్పత్తులు

ప్రధాన ఉత్పత్తి ఎం సి సీ, ఇది మొక్కల ఫైబర్ నుంచి తయారైన తెల్లటి పౌడర్ ఫార్మా ఔషధాల్లో బైండర్, ఆహారంలో థికెనర్, కాస్మెటిక్స్‌లో టెక్చరైజర్‌గా ఉపయోగిస్తారు. 100+ గ్రేడ్‌ల ఎం సి సీ ను 65 దేశాలకు సరఫరా చేస్తుంది.

## యూనిట్లు

తెలంగాణ, (పాశమైలారం, సుల్తాన్ పూర్), గుజరాత్, (ఝుగడియా, దాహెజ్), కర్ణాటక, (రాయచూర్)లో అత్యాధునిక ఫ్యాక్టరీలు ఉన్నాయి. పాశ మైలారం యూనిట్ ఎం సి సీ కు ప్రధాన కేంద్రం ఇటీవలి సంఘటనలు 2025 జూన్ 29 నాడు పాశ మైలారం యూనిట్ లో ఎయిర్ డ్రయ్యర్ పేలుడు జరిగి 42 మంది మరణించారు, ఇంకో 10 మంది అడ్రస్ లేకుండా పోయారు. ఈ సంఘటన తో స్టాక్ మార్కెట్లో ఈ కంపెనీ షేర్ 14% పడి పోయింది. యాజమాన్యం పై కేసులు నమోదై, బాధితులకు నష్ట పరిహారాలు ఆలస్యమవుతున్నాయని విమర్శలు వచ్చాయి. సిగాచి పరిశ్రమ పాశ మైలారం పేలుడు (2025 జూన్ 29) దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదు, (నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ ), తెలంగాణ ప్రభుత్వ నిపుణుల కమిటీల ఆధ్వర్యంలో విచారణ లు కొనసా...గుతున్నాయి. ప్రాథమిక నివేదికల ప్రకారం స్ప్రే డ్రయ్యర్ లోపమే కారణమని భావిస్తున్నారు, కానీ భద్రతా లోపాలు, అనధికార రసాయన నిల్వల పై దృష్టి పడింది. డిసెంబర్ 2025 నాటికి పూర్తి నిపుణుల నివేదిక రాలేదు, దర్యాప్తు ఆలస్యమవుతోంది.

## కమిటీలు .

తెలంగాణ ప్రభుత్వం పేలుడు కారణాలను గుర్తించేందుకు నిపుణుల సమితిని ఏర్పాటు చేసింది. ఎన్ డీ ఎం ఏ అధ్యయనం కొన సాగుతోంది, శిథిలాల్లోని పరికరాలు, డ్రమ్ లను విశ్లేషిస్తున్నారు. యాజమాన్యం పై కేసులు నమోదై, భవన నిర్మాణ లోపాలు కూడా పరిశోధనలో ఉన్నాయి.

## ప్రస్తుత స్థితి

అధికారిక ప్రకటనలు లేకపోవడం తో బాధిత కుటుంబాలు నష్ట పరిహారాలకు ఆలస్యమవుతున్నాయి. కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు దర్యాప్తు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. డిసెంబర్ 7 నాటి వార్తల ప్రకారం కంపెనీ ఆర్థిక స్థితి కూడా దర్యాప్తును ప్రభావితం చేస్తోంది.


సిరి

# సిగాచి మృతుల ఆత్మఘోష సీఎంకు పట్టదా?

డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి

- బాధితులకు రూ.కోటి పరిహారం ఏమైంది ?
- నాలుగునెలలుగా ఎదురు చూపులే...
- యాజమాన్యానికి ఏజెంట్లుగా మారిన అధికారులు
- హైకోర్టు మొట్టికాయలు వేసినా ఎందుకు అరెస్ట్ చేయరు
- సిట్ వేయరు... అరెస్టులు చేయరు
- సిగాచి యాజమాన్యాన్ని కాపాడుతున్న కాంగ్రెస్ సర్కార్
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు
- న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ





- ఆదాని, అంబానీ ఆస్తులు పెరుగుతున్నాయి
- హక్కుల కోసం కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలు చేయాలి
- కేటీఆర్ నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా కలిసివస్తే స్వాగతిస్తాం
- సీఎంకు లేబర్ కోడ్స్ పై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ లో బిల్లు పెట్టి కేంద్రానికి పంపాలి
- సీఐటీయూ ఉమ్మడి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి బీవీ రాఘవులు
- మెదక్ లో అట్టహాసంగా ప్రారంభమైన సీఐటీయూ రాష్ట్ర మహాసభలు






# కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్..

## కార్మికుల జీతాలు పెరగడం లేదు



**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 07 (సిరి న్యూస్) :** కేంద్రంలోని మోడీ సర్కార్ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని సిఐటియు ఉమ్మడి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి బివి. రాఘవులు విమర్శించారు.ఆదివారం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభలు మెదక్ పట్టణంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.మహాసభల సందర్భంగా కార్మికులు మెదక్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నుంచి చిల్డ్రన్స్ పార్క్ వరకు ఎర్ర జెండాలు పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. చిల్డ్రన్స్ పార్క్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కార్మికులను ఉద్దేశించి రాఘవులు మాట్లాడుతూ.. ఎయిర్ ఇండియా ఉంటే విమాన సర్వీసులు తక్కువ రేట్ ఉండేవని దాన్ని టాటా అమ్మడం వల్ల ప్రవేట్ ఎయిర్ వే కంపెనీలు ఇష్టారాజ్యాంగా వ్యవహారిస్తున్నాయని ఆరోపించారు.ఇండిగో విమానాలు నిలిచిన నేపథ్యంలో విమానాల రెట్లు అడ్డగోలుగా పెంచి ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు.కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యానికి ఇది నిదర్శనమన్నారు. ఎయిర్ ఇండియా ప్రభుత్వ ఆధీనంలో ఉండి ఉంటే చౌకగా విమాన చార్జీలు ఉండేవన్నారు.ప్రధాని మోడీ తీసుకుంటున్న చర్యల వల్ల మేదే కు ప్రమాదం వచ్చిందన్నారు.పాలకులు ఆశలు, అంగన్వాడీ కార్యకర్తలు వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు.మోడీ పాలనలో ఆదాని, అంబానీ ఆస్తులు 600 శాతం పెరుగుతున్నాయని, కార్మికుల జీతాలు మాత్రం పెరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంపద సృష్టించము కానీ కార్మికులు వేతనలు పెరగలేదని వాపోయారు.కార్మికులు హక్కులను కాపాడుకోవలసిన సమయం వచ్చిందని, రాబోయే కాలంలో కార్మిక సంఘాలు ఐక్యత తో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.దేశంలో చాలా మందికి ప్రభుత్వ వైద్యం అందటం లేదని వాపోయారు.ప్రతి యేటా 6కోట్ల మంది వైద్యం చేసుకొని పేదవాళ్ళు అవుతుంటే హాస్పిటల్స్ కట్టిన వాళ్ళు మాత్రం కోటీశ్వరులు అవుతున్నారన్నారు.కార్మికుల పిల్లల్ని ప్రవేట్ స్కూల్ పంపడం వల్ల వారి ఆదాయం నుండి 25 శాతం అదనంగా ఖర్చు అవుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి విదంగా పాలకుల నిర్ణయాలు ఉంటున్నాయని,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. రాజ్యాంగలో ఉన్న హక్కులను కాపాడుకోవాలన్నారు. మోదీ ప్రభుత్వంలో రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు.గిట్టు బాటు ధర లేకుండ ఉండటం రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు.రైతులకు సిఐటియూ అండగా ఉండాలన్నారు.కార్మికులు ఐక్యతగా ఉండాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ లు కార్మికుల హక్కులు కాలరాస్తున్నాయని ఆరోపించారు.కేటీఆర్ 4 లేబర్ కోడ్ ల కు వ్యతిరేకంగా సమ్మె చేస్తామని చెప్పడన్నీ స్వాగతిస్తున్నామని,తెలంగాణ రాష్ట్రంలో పదేండ్లు మీ పార్టీ అధికారంలో ఉంది అప్పుడు ఎందుకు మాట్లాడలేరని ప్రశ్నించారు.నిజాయితీగా కలిసి రండి..మోసపూరితంగా రాకండనీ కేటీఆర్ హితవు పలికారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే 4 లేబర్ కోడ్ లు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని శాసనసభలో బిల్లు పెట్టీ కేంద్రానికి పంపలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల తరుపున ఉంటుందా.. కార్పొరేట్ శక్తుల తరుపున ఉంటారా ఆలోచించుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో సిఐటీయూ జాతీయ అధ్యక్షులు హేమలత జాతీయ కోశాధికారి సాయిబాబా, సిఐటీ యూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చుక్క రాము లు, పాలడుగు భాస్కర్, రాష్ట్ర నాయకులు వీరయ్య, రమ,రాములు, మల్లికార్జున్, బాలమణి, ఏ. మల్లేశం, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.













# హామీల పేరుతో కాంగ్రెస్ మోసం

- **హస్తం పార్టీకి గుణపాఠం చెప్పాలి**
- **వంటేరు ప్రతాప్ రెడ్డి**

**మనోహరాబాద్, డిసెంబర్ 7 (సిరి న్యూస్) :** రెండేళ్ల క్రితం ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పి బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర మాజీ ఎఫ్డిసి చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని కాళ్లకల్ గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న తుమ్మల పుష్పలత వెంకటేశ్వరరావు యాదవ్ కు మద్దతుగా ఆదివారం ఆయన ప్రచారం నిర్వహించారు. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. మరో మూడేళ్లు అయితే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడుతారని తెలిపారు. ఆ తర్వాత వచ్చే ప్రభుత్వం టీఆర్ఎస్ దేనిని, కాబోయే సీఎం కేసీఆర్ అని గుర్తు చేశారు. కేసీఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమం తప్ప ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ఇచ్చింది శూన్యమని మండిపడ్డారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మోసం చేసిన కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షు డు ఇంద్రసేనా యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# పోలింగ్ ప్రశాతంగా జరగాలి

**సిద్దిపేట, సిరి న్యూస్ :** సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు (మొదటి దశ) ప్రశాంతంగా, శాంతి భద్రతల నడుమ జరిగేందుకు గాను సెక్షన్ 163 BNSS, 2023 అమలు చేయడమైనది . తేదీ: 09-12-2025 సాయంత్రం 05:00 గంటల నుండి తేదీ: 12-12-2025 ఉదయం 07:00 గంటల వరకు అమలులో ఉంటాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం, కర్రలు, లాఠీలు, రాళ్లు, కొడవళ్ళు, గొడ్డళ్ళు, ఇతర ప్రాణాంతక ఆయుధాలను కలిగి ఉండటాన్ని పై తెలిపిన చట్టం ద్వారా నిషేధించబడింది. ఈ ఆంక్షలు ముఖ్యంగా దౌల్తాబాద్, గజ్వేల్, జగదేవ్‌పూర్, మార్క్కూక్, ములుగు, రాయపోల్ మరియు వర్గల్ మండలాల పరిధిలో అమలులో ఉంటుంది. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది, నిజమైన అంత్యక్రియల ఊరేగింపులు మరియు చట్టబద్ధంగా అనుమతి పొందిన ఇతర నిజమైన ఊరేగింపులు లేదా కార్యక్రమాలకు ఈ ఆంక్షలలో మినహాయింపు ఉంటుంది. పై నిబంధనలు ఉల్లంఘించే ఏ వ్యక్తినైనా చట్టం ప్రకారం ప్రాసిక్యూట్ చేసి శిక్షార్హులుగా పరిగణించబడుతుందని ప్రజలకు తెలియజేయడమైనది.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**సిద్దిపేట, సిరి న్యూస్:**

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్ 22 (1) (a )నుండి (f) మరియు 22 (2) (a) & (b), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 09-12-2025 ఉదయం 6:00 నుండి 24-12-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు ప్రజలు అందరూ సహకరించాలని కోరడమైనది. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: 09-12-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 24-12-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 db (A), 45db (A), 65db (A), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నాయిస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ & కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ గారు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడమైనది. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 BNS, సెక్షన్ 70(A), 70(B) 70 C, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.



- గత పాలకులు అభివృద్దిని పూర్తిగా విస్మరించారు
- కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను భారీ మేజార్టీ తో గెలిపించాలి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
- పలు గ్రామాల్లో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఇతర పార్టీల నాయకులు




# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం




**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 07(సిరి న్యూస్)** :కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు కోరారు. ఆదివారం పాపన్నపేట మండలం ఎల్లాపూర్, పొడిచన్ పల్లి తండా, శేరిపల్లి, కొడుపాక,నాగసన్ పల్లి, గాజుల గూడెం తదితర గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి కాంగ్రెస్ అభ్యర్థుల పక్షాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కి కోట్లాది రూపాయలు కేటాయించామని తెలిపారు. గత పాలకులు మెదక్ నియోజకవర్గ అభివృద్ధి ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు ప్రవేశ పెట్టామన్నారు. ఇల్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని తెలిపారు. మహిళకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. తమ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి ప్రజలందరికి అందేలా కృషి చేస్తానన్నారు.అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తామని తెలిపారు.రేషన్ కార్డులు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇప్పిస్తామన్నారు.ఎన్నికల్లో చెప్పిన విదంగా ఆరు గ్యారెంటీ లను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మెదక్ నియోజకవర్గం లో మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కి కోట్లాది రూపాయల నిధులు తెచ్చినట్లు తెలిపారు.నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి వారి కష్టసుఖాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా మండలంలో ఆయా గ్రామాల్లో ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# యథేచ్ఛగా డబ్బాల ఏర్పాటు

- అనుమతి లేకున్నా అక్రమ సిట్టింగులు
- సహకార సంఘమా.. సంఘం సీఈఓనా మజాకా

**కొల్చారం** కొల్చారం మండల పరిధిలోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన రంగంపేట పోచం శెట్టిపల్లి ఏడు పాయల వనదుర్గా మాత ఆలయ సమీపంలో రెస్టారెంట్లు దాబా హోటల్ ఏర్పాటుచేసి అక్రమ మద్యం విక్రయిస్తూ పర్మిట్ రూమ్ అనుమతి లేకున్నా బార్ రెస్టారెంట్ తలపించేలా మద్యం ప్రియులకు సేద తీరేందుకు యాజమాన్యం డబ్బులు నింపుకునేందుకు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు వ్యాపార కేంద్రమైన రంగంపేటలో సహకార సంఘం సీఈవో స్నేహితునితో కలిసి సంగారెడ్డి మెదక్ ప్రధాన రహదారి ప్రక్కనే నక్షత్ర దాబా రెస్టారెంట్ ఏర్పాటు చేసి దాబా అనుమతి లేకుండానే పెద్ద ఎత్తున మద్యం సేవించడానికి అనుమతి అక్రమంగా కొనసాగుతుంది వీటిని అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ స్థానిక పోలీసులు కూడా ఇక్కడ వైపు చూడడం లేదని విమర్శలు గొప్ప మంటున్నాయి స్థానిక ఎన్నికల నేపథ్యంలో కూడ ఎన్నికల స్థాయి అధికారులు ఎన్ని నిబంధనలు పెట్టిన అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు ప్రతి నెల పోలీస్ ఎక్సైజ్ వివిధ శాఖల అధికారులకు నెల గడవకముందే ముడుపులు ముందే ముట్టచెప్తుతున్నారు సంగారెడ్డి మెదక్ రోడ్డుతో పాటు మెదక్ హైదరాబాద్ ఎన్హెచ్ 765 డి రహదారి ఉండడం ఇక్కడ మద్యం పెద్ద ఎత్తున సేవించి ప్రమాదాల బారిన పడి మరణించింది దాఖలాలు ఎన్నో ఉన్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తూ సెట్టింగులు నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని సమీప గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు రంగంపేట నక్షత్ర జాబా వందల మంది మద్యం సేవిస్తూ భోజనాలు ఇక్కడి కానిస్తున్నారు యాజమాన్యం పెద్ద ఎత్తున డబ్బులు తీసుకొని లక్షల కోట్లు గడిస్తున్నారు అక్రమ



జావాలు ఏదేచ్ఛగా మద్యం విక్రయాలపై స్థానిక ఎస్సైని వివరణ కోరగా అందుబాటులోకి రాలేరు



# కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

- బీఆర్ఎస్ మద్దతు దారులను భారీ మెజార్టీతో గెలిపించండి
- మండల బీఆర్ఎస్ అధ్యక్షులు భక్తుల వీరప్ప

**టేక్మాల్ డిసెంబర్ 07: సిరి న్యూస్) :** కేసీఆర్ పాలనలోని గ్రామపంచాయతీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో గొల్లగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నాయికోటీ భాస్కర్ కు కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో యువకుల పాత్ర ప్రధానమని, గ్రామ అభివృద్ధి కోసం నిత్యం పరితపించే యువ నాయకుడిని, ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులను, ఏ సమస్య వచ్చినా స్పందించే గుణం కలిగిన మనుషులను గ్రామ సర్పంచుగా వార్డు మెంబర్లుగా ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో గ్రామాల ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించారని, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనాలు, గ్రామ పంచాయతీల భవన నిర్మాణాలు, ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు, అంతర్గత మరుగు కాలువలు, సీసీ రోడ్లు, హరితవనాలు, వీధి దీపాలు, లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించే విధంగా విద్యుత్ సరఫరా నిర్వహణ మెరుగు వంటి ఎన్నో వసతులను అందుబాటులోకి తెచ్చి గ్రామాలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేశామని వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో గ్రహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచులను వార్డు నెంబర్లను ఎన్నుకోవాలని సూచించారు. టేక్మాల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి నాయికోటీ భాస్కర్ ప్రజలకు అందుబాటులో ఉంటారని, మొదటి నుంచి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని అన్నారు. మంచి కోరే మనుషులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటే అభివృద్ధి సంక్షేమ దిశలో ఉంటాయని విషయాన్ని గ్రామ ప్రజలు గ్రహించాలని కోరారు. ఈనెల 11వ తేదీన గురువారం జరిగే సర్పంచ్ ఎన్నికలు మన వి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ సుప్రజా భాస్కర్, యంపి సలీం, కమ్మరి సిద్ధయ్య, చింత రవి, గోవింద చారి, కిషన్, సత్యం, లక్ష్మణ్, అంజయ్య, సాయిలు, ఎల్లయ్య, రాములు కిష్టయ్య, నవీన్, రాజు, నర్సింలు, లింగం, నాయకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# చిలిపిచేడ్ బీజేపీలో చేరిన మాజీ సర్పంచ్





**చిలిపిచేడ్ డిసెంబర్ 7,సిరి న్యూస్) :** చిలిపిచేడు మండలం జగ్గంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అనంతరామ గౌడ్ సభ్యులు మల్లేష్ తదితరులు మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాళ్లాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు ఎంపీ రఘునందన్ రావు చేపట్టిన అభివృద్ధి పనులు ఆకర్షితులై చేరికలు జరిగాయని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ గౌడ్ రమేష్ గౌడ్ బాలరాజు గుండం శంకర్ సంఘసాని రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిలిపిచేడ్ మండలంలో ఏకగ్రీవం

- రెండు గ్రామాలలో కాంగ్రెస్ నుండి ఏకగ్రీవం

**చిలిపిచెడ్ డిసెంబర్ 7 సిరి న్యూస్) :** చిలిపి చెడు మండలం నుండి ఏకగ్రీవంగా గ్రామ సర్పంచిగా రాందాస్ గూడా గ్రామం నుండి శ్రీమతి గౌరీ శ్రీధర్ రెడ్డి మరియు రహీం కూడా తండా నుండి ఆనంద్ నాయక్ రెండు గ్రామాల పంచాయతీ మెంబర్లకు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండల అధ్యక్షులు ఎస్ నారాయణరెడ్డి మరియు ఉపాధ్యాయులు పండరి, రెండు గ్రామాల నుండి గ్రామ ప్రజలకు మరియు వార్డు మేం వలకు సర్పంచ్లకు గ్రామ ప్రజలు వారిని హృదయపూర్వకంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా గులాబీ జెండా ఎగురాలే



- మండల బీఆర్ఎస్ అధ్యక్షులు భక్తుల వీరప్ప



**టేక్మాల్ డిసెంబర్ 07: సిరి న్యూస్) :** పంచాయితీ ఎన్నికల్లో పల్లె పల్లెనా గులాబీ జెండా పార్టీ కార్యకర్తలంతా సమన్వయంతో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు. ఒక సైనికుడిలా పనిచేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. టేక్మాల్ మండలంలోని ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలిస్తేనే రెండేళ్లుగా ఆగిపోయిన అభివృద్ధి మళ్లీ పరుగులు పెడుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను,420 బోగస్ హామీలను ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు తెలియచేయాలి. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధికి ప్రజలకు గుర్తుచేయాలి.గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా టిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేశారన్నారు. గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందని, ఆ పార్టీకి వారు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందని, గ్రామాల్లో సెక్రటరీలు సైతం తప్పించుకొని తిరిగే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలతో పాటు విద్య, వైద్యం, రోడ్లు దెబ్బతిన్నా పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు బోనస్, మద్దతు ధర ఇవ్వలేదన్నారు. పింఛన్లు పెంచుతామని, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని ఇవ్వలేదన్నారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వలేదని, యువతకు ఉద్యోగాలు లేవని.. ఇలా ప్రతి రంగాన్నీ నిర్వీర్యం చేసిందన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధే గ్రామాల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా గెలిపిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ సుప్రజా భాస్కర్, యంపి సలీం, కమ్మరి సిద్ధయ్య, గోవింద చారి, లక్ష్మణ్, సత్యం, సాయిబాబా, కిషన్, సాయిలు అంజయ్య ఎల్లయ్య నవీన్ కుమార్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భ్రమరాంబ కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి ద్వితీయ వార్షికోత్సవం

- ముఖ్యఅతిథిగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ పట్లోల్ల సంగమేశ్వర్



**వట్పల్లి డిసెంబర్ 7 (సిరి న్యూస్) :**వట్టిపల్లి మండలంలో మరువెల్లి గ్రామంలో ఒగ్గు శ్రీశైలం , ఒగ్గు రమేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పునర్వాసు నక్షత్ర యుక్త శుభలగ్నం పురస్కారమున భ్రమరాంబ కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి వారి ఒగ్గు కళ్యాణం, అగ్ని గుండాలు, ఒగ్గు కథలు, తీర్థ ప్రసాద, మరియు అన్నప్రసాద ఇంటింటి కార్యక్రమంలో భగవంతుని అనుగ్రహంతో యువత గ్రామ పెద్దలు ప్రజల సంక్షేమంలో నిర్వహించబడునని పట్లోల్ల సంగమేశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివ చరణ్, రాజు పాటేల్, సంఘ పరమేశ్వర్ ,జుట్టు పెద్ద నరసింహులు, పెద్ద గొల్ల శంకర్, గ్రామ పెద్దలు ,గ్రామ నాయకులు, వివిధ గ్రామ ప్రజలు, ఒగ్గు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపించండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

- బీఆర్ఎస్ అభ్యర్థి మధునాల చంద్రకళ



**అందోల్ డిసెంబర్ 7 (సిరి న్యూస్) :**అందోల్ మండల్ చందంపేట గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి మధునాల చంద్రకళ స్థానిక సమస్త ఎన్నికల్లో భాగంగా చందంపేట గ్రామంలో గడపగడపకు ప్రచారం చేస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పథకాలను అమలు చేసిందని మధునాల చంద్రకళ అన్నారు. నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మెదల్ వంచి మన గ్రామ అభివృద్ధికి వచ్చే నిధులను తీసుకువచ్చి సేవలు చేస్తానని ఆమె అన్నారు. నన్ను దీవించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించి గ్రామాభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని మధునాల చంద్రకళ హామీ ఇచ్చారు.

# 18వ మహా పడిపూజ

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు



**తూప్రాన్ డిసెంబర్ 7 సిరి న్యూస్) :**<తూప్రాన్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం రోజు 18వ మహా పడిపూజ నిర్వహించిన అయ్యప్ప భక్తుడు రవీందర్ రెడ్డి పడిపూజ కార్యక్రమం వైభవపితంగా అలంకరించి పదు నెట్టబడి అధిపతి అయిన అలంకార ప్రియుడు శబరిమలై అయ్యప్ప స్వామిగా భక్తులకు ఆశీస్సులు అందిస్తున్న తూప్రాన్ అయ్యప్ప స్వామి గుడిలో మహా పడిపూజ కార్యక్రమాలు నిర్వహించారు ఉదయం గణపతి హోమం పూజ సుబ్రహ్మణ్య స్వామి పూజ కార్యక్రమాలు నిర్వహించారు 18 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి మండల దీక్ష పూనుకుని శబరిమల అయ్యప్పస్వామి ఆశీర్వాదంతో అంచలంచలుగా వ్యాపారాలు ఎదగడంతో క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం అయ్యప్ప మాల వేస్తున్నానని అయ్యప్ప దీక్షలో ప్రతి సంవత్సరం ఇరుముడి కట్టుకొని పెద్ద పాదం చిన్న పాదం కాలినడకన అయ్యప్ప సన్నిధానం చేరుకొని 18 మెట్లు ఎక్కి స్వామి వారికి ఇరుముడి నెయ్యభిషేకం సమర్పించి అయ్యప్ప స్వామిని దర్శించుకుంటామని గురు స్వామి రవీందర్ రెడ్డి 18వ సారి అయ్యప్ప మాల ధారణ పూర్తి అయినందువల్ల ఈరోజు అయ్యప్ప స్వామి గుడిలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించినట్లు గుడి పూజారులు తెలిపారు పూజా కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మనోహరాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మహిపాల్ రెడ్డి తూప్రాన్ బి ఆర్ ఎస్ నాయకుడు కాశిరెడ్డి.అయ్యప్ప స్వాములు శ్రీనివాస్ రెడ్డి సాయి రెడ్డి రాములు నవీన్ రెడ్డి ఓంకార్ జయ రాములు అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జోగిపేటలో అయ్యప్ప స్వామి పడిపూజ

**ఆందోల్ డిసెంబర్ 7 (సిరిన్యూస్) :** జోగిపేటలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పట్లూరీ శివశేఖర్ గారి కుమారులు శివ అరుణ్ మరియు శివ కిరణ్ కన్నె స్వాముల అయ్యప్ప స్వామి పడిపూజను శుభకార్యంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు డి.బి. నాగభూషణం, చాపల వెంకటేశం, రంగం పేట కుమార్, పిరగారి భిమేశ్, డాకూరి శ్రీనివాస్, డాకూరి అశోక్, నార్సింగ్ సాయిబాబా తదితరులు పాల్గొని స్వామివారి దీవెనలు పొందారు.



# బస్వాపూర్ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్యే సతీమణి



**వెల్దుర్తి, డిసెంబర్ 07,( సిరి న్యూస్) :**వెల్దుర్తి మండల కేంద్రంలోని బస్వాపూర్ గ్రామపంచాయతీలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. సర్పంచ్ పదవికి దాఖలు చేసిన నామినేషన్లలో, కార్వాన్ నియోజకవర్గం ఎంఐఎం ఎమ్మెల్యే కౌసర్ మోహినుద్దీన్ సతీమణి నజ్మా సుల్తానా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆమెకు పోటీగా ఉన్న కాసాల ఇందిరా తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో ఎన్నిక పోటీ లేకుండా ముగిసింది. ఏకగ్రీవ ఎన్నిక అనంతరం నజ్మా సుల్తానా గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన విశ్వాసం భాద్యతను మరింత పెంచిందని, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు. బస్వాపూర్‌లో మౌలిక వసతుల విస్తరణ, రహదారులు, శుచిత, మహిళలకు ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్టు తెలిపారు.

# కాంగ్రెస్, సీపీఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

- బీజేపీ మతోన్మాదులను చిత్తుగా ఓడించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్



**సదాశివపేట. డిసెంబర్ 7. (సిరి న్యూస్) :** పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల్లో అభివృద్ధిని సాధించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తాజోద్దీన్ అన్నారు. ఆదివారం సదాశిపేట లోని సిపిఐ పార్టీ కార్యాలయం ఏర్పాటుచేసిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాజోద్దీన్ మాట్లాడుతూ సదాశివపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో, తండాల్లో కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలు గిరిజన తండాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మద్దతు తెలుపుతున్నవారిని భారీ మెజార్టీతో ప్రజలు ఎన్నుకొని ప్రజా సమస్యలను పరిష్కరించే వారికి స్థానం కల్పించాలన్నారు. మతోన్మాద శక్తులను బిజెపి నేతలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు సిపిఐ బలపరిచిన అభ్యర్థులకు సిపిఐ నాయకులు కార్యకర్తలు ఓటు వేసి పార్టీ గెలిచేలా కృషి చేయాలని కోరారు. మావోయిస్టు హిడ్మా ఎన్కౌంటర్ ఒక బూటకం అన్నారు. అడవి సంపదను దోచుకొని దాని అంబానీలకు అప్పగించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప, నాయకులు సాదిక్ అలీ, పూలమ్మ, జ్యోతి, సరస్వతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామప్రజలే బలం బలగం

- మీ ఆశీర్వాదం మీ మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా
- ఆర్ ,రామచంద్రారెడ్డి



**అందోల్ డిసెంబర్ 7 (సిరి న్యూస్) :** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అందోల్ మండలంలోని సంగుపేట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి రామచంద్రారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడప గడపకు సందర్శిస్తూ గ్రామ ప్రజలలో ముఖాముఖిగా మాట్లాడి కరపత్రాలను అందజేశారు. గ్రామ అభివృద్ధి సంక్షేమం కోసం సమరమైన నాయకత్వం అవసరమని చెబుతూ తమ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని రామచంద్రారెడ్డి గ్రామస్తులను కోరారు. ప్రచార కార్యక్రమంలో మహిళలు యువత మంచి స్పందన ఇవ్వగా గ్రామంలో ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది.





# గ్రామ అభివృద్ధికై శ్రీమంతుడు వచ్చాడు

- మీ ఇంటి బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ అభ్యర్థి ఒగ్గు సాయికుమార్ యాదవ్



**అందోల్ డిసెంబర్ 7 (సిరిన్యూస్) :** ఆందోల్ మండలంలోని నేరడిగుంట గ్రామంలో గ్రామ అభివృద్ధికై నేను అభివృద్ధి చేస్తానని బొగ్గు సాయికుమార్ యాదవ్ ఒక శ్రీమంతుడు ఊరికి వచ్చాడు. నా తల్లి తండ్రి కల నా ఊరు బాగు చేస్తానని ఒక శ్రీమంతులాగా వచ్చి బరిలో దిగాడు. ఈ శ్రీమంతుడికి గ్రామ ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అతి చిన్న వయసులోనే తల్లి తండ్రి ఆశయాలు నెరవేర్చాలంటే నేను మన గ్రామానికి అభివృద్ధి చేసి చూపిస్తానని నా మీద నమ్మకం ఉంచి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారని గ్రామ ప్రజలను ఇంటింటి ప్రచారంలో ఓగ్గు సాయికుమార్ యాదవ్ అన్నారు. మీ ఇంటి బిడ్డగా ఆదరిస్తే అభివృద్ధి చేయడానికి నేను వచ్చాను అని



సాయికుమార్ యాదవ్ అన్నారు.. అభివృద్ధి అంటే విద్య వైద్యం లలో , కాకుండా గ్రామ అభివృద్ధిని నా నెత్తి మీద బాధ్యతయుతంగా పెట్టుకొని ఎల్లప్పుడూ కష్ట కాలంలో ముందుంటానని ఆదరించి బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన ఒగ్గు సాయి కుమార్ యాదవ్ అన్నారు అన్నారు.

# వ్యాయామంతో ఆరోగ్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు, డిసెంబర్ 7 (సిరి న్యూస్) :** వ్యాయామం తో ఆరోగ్యం చేకూరుతుందని పటాన్ చెరు ఎం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పటాన్ చెరు డివిజన్ పరిధి లోని మైత్రి మైదానం, కృషి డిఫెన్స్ కాలనీ, సింఫనీ కాలనీ లలో 66 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లను శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కోసం ఓపెన్ జిమ్ లు ఎంతగానో ఉపకరిస్తాయని ఆయన తెలిపారు. నూతన కాలనీల లోనూ ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎం డీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి ప్రిథ్వీరాజ్, ఆయా కాలనీల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.